ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 17 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## లారీలను 24 గంటల్లో అన్లోడ్ చేయాలి...

## అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆదేశం..

జగిత్యాలప్రతినిధి,మే16 (ప్రజాజ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుండి మండల తహసీల్దార్లు, ఎసెచ్ఓలు, ఎంపీడీఓలు, ప్యాక్స్ సీఈ ఓలతో ఆమె గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొను గోళ్ల పురోగతి,

10లో.





# "రైతు చెమటకు గౌరవం..
# ప్రతి గింజకు ప్రభుత్వం భరోసా"

### -. పెద్దపల్లిలో వరి, మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వ విప్ విజయరమణరావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి; పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో పాటు హమాలీల కొరత కూడా కొంత మేర ఉందన్నారు. అయినప్పటికీ ఐకేపీ, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి నమోదైనట్లు సివిల్ సప్లై అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. మే 25వ తేదీ నాటికి మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచే

# 48 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి



### –జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### – ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ పట్టాలపై కఠిన చర్యలు

పెద్దపల్లి, ప్రతినిధి మే-16 ప్రజా జ్యోతి;ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 273లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ రికార్డు నమోదులపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్వే నెం. 273లో మొత్తం130.00 ఎకరాల ప్రభుత్వ భూమి

# పోక్సో కేసులో పరారీలో బండి భగీరథ



### – కేంద్ర మంత్రి నివాసంలో పోలీసుల సోదాలు

కరీంనగర్ క్రైం,మే 16,ప్రజాజ్యోతి: పోక్సో కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ కోసం కరీంనగర్ పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి నిందితుడి కోసం విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని

# ఏఎస్సై ఉమారాణిని అభినందించిన పోలీస్ కమిషనర్



# గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- కరీంనగర్ కమిషనరేట్‌లో 6 కీలక చెక్‌పోస్టులు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



# టీజీఎన్పీడీసీఎల్‌లో "వన్ మినిట్ రూల్" అమలు

## -సిబ్బంది భద్రతకు మరింత పటిష్ట చర్యలు

## -ఎస్ఈ గంగాధర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 16 ప్రజా జ్యోతి;** విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ టీజీఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో "వన్ మినిట్ రూల్" పేరుతో ప్రత్యేక భద్రతా విధానాన్ని అమలు చేస్తున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. పనులు ప్రారంభించే ముందు ప్రతి ఉద్యోగి కేవలం ఒక నిమిషం సమయం తీసుకుని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించడం ఈ విధానంలోని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక భద్రతా విధానం ద్వారా విద్యుత్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, సిబ్బంది ప్రాణాలను రక్షించడం, విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా నిర్వహించడం లక్ష్యమని తెలిపారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆలోచనతో ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. "వన్ మినిట్ రూల్" అమలుపై సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున "ఒక్క నిమిషం జాగ్రత్త" సిబ్బంది ప్రాణాలను కాపాడగలదని గంగాధర్ తెలిపారు. "వన్ మినిట్ రూల్"లో భాగంగా లైన్ క్లియర్ (ఎల్‌సీ) పొందిన విషయాన్ని నిర్ధారించుకోవడం, ఇండక్షన్ టెస్టర్‌తో లైన్‌లో విద్యుత్ సరఫరా లేదని పరీక్షించడం, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) ధరించడం, ఎర్తింగ్ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు చేయడం వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే పని ప్రదేశంలో ఇతర ప్రమాదాల అవకాశాలను గుర్తించడం, డబుల్ ఫీడింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, టీమ్ సభ్యుల అప్రమత్తతను నిర్ధారించుకోవడం, పనికి ఉపయోగించే పరికరాలు సురక్షిత స్థితిలో ఉన్నాయో లేదో పరిశీలించడం వంటి అంశాలు కూడా ఈ విధానంలో భాగమని పేర్కొన్నారు. టీజీఎన్పీడీసీఎల్‌లో ప్రతి ఉద్యోగి "వన్ మినిట్ రూల్"ను తప్పనిసరిగా పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు, భద్రతా శిక్షణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేస్తే విద్యుత్ ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు. "ఒక్క నిమిషం ఆలోచన -- జీవితాంతం భద్రత" అనే సందేశంతో "వన్ మినిట్ రూల్"ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎస్ఈ గంగాధర్ స్పష్టం చేశారు.

# "రైతు చెమటకు గౌరవం.. ప్రతి గింజకు ప్రభుత్వం భరోసా"

## -. పెద్దపల్లిలో వరి, మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వ విప్ విజయరమణరావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో పాటు హమాలీల కొరత కూడా కొంత మేర ఉందన్నారు. అయినప్పటికీ ఐకేపీ, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి నమోదైనట్లు సివిల్ సప్లై అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. మే 25వ తేదీ నాటికి మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. అధిక ఎండల కారణంగా మిల్లులకు ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ రైతులు ఆందోళన చెందవద్దన్నారు. నియోజకవర్గంలోని 11 కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, మక్కల రైతులు కూడా ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం మక్కలకు క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ఇస్తోందని తెలిపారు. గన్నీ సంచులు కొనుగోలు చేసిన



రైతులకు ఒక్కో సంచికి రూ. 21 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని, ఆ మొత్తాన్ని సెంటర్ ఇన్‌చార్జ్ నిర్వహణ ఖాతాలో జమ చేసి రైతులకు అందజేస్తారని వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ లేకుండా రైతులకు న్యాయం చేస్తున్నామని విజయరమణరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసని, ప్రస్తుతం కటింగ్ లేకుండా కొనుగోళ్లు జరుగుతుండటాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక రాజకీయ విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులు అలాంటి ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఇప్పటికే 60 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, మిగిలిన 40 శాతం కొనుగోళ్లు వచ్చే 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం, మక్కలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**గంగాధర మే16: (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించి, రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, పొలస నుండి విచ్చేసిన నేల విభాగ శాస్త్రవేత్త డాక్టర్. రవి హాజరై మాట్లాడుతూ.. నేల ఆరోగ్యంగా ఉంటే పంట దిగుబడి బాగుంటుంది అని, కావున రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని వివరించారు. అలాగే యూరియా వాడకాన్ని తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, జీవన ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రైతులు వరి సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని, రైతులకు సన్న రకాల సాగు ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గంగాధర మండల డీలర్లకు వరి సన్న రకాల లను అందుబాటులో ఉంచాలని వరిసన్న రకాల సాగు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి- రాజన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, వంశీధర్ గౌడ్, గోపీచంద్ , గంగాధర మండల ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.





# టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి శంకర్‌కు నాలుగోసారి ఏకగ్రీవ ఎన్నిక

## -హ్యూమన్ రైట్స్ అండ్ ఇంటలెక్చువల్ ఫోరం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షుడిగా బొంకూరి శంకర్ నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హ్యూమన్ రైట్స్ అండ్ ఇంటలెక్చువల్ ఫోరం, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని టీఎన్‌జీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌తో పాటు జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందీప్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపట మేమెంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ అండ్ ఇంటలెక్చువల్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అల్వాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ కార్మిక శాఖ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కలవల మల్లేష్ మాట్లాడుతూ బొంకూరి శంకర్ వరుసగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన ఉద్యోగుల పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన టీఎన్‌జీవో ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సేవలో కూడా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరుక సత్తన్న, శ్రీధర్, వెంకటేష్, రాకేష్, రాజన్న, అశోక్, రామ్మూర్తి భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి మాజీ ఎంపిటిసి దంపతుల విరాళం

## -50 గ్రాముల వెండి బహుకరణ

## - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గంగుల భారతి-- వెంకటేశం దంపతులు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 16 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న శ్రీ కట్ట మైసమ్మ ఆలయంకు చందపల్లె మాజీ ఎంపీటీసీ గంగుల భారతి--వెంకటేశం దంపతులు 50 గ్రాముల వెండిని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు దంపతులకు తీర్థ ప్రసాదం అందజేసి పూలమాలలు, కండువాలతో ఘనంగా సత్కరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గండు రంగయ్య, భూతగడ్డ సంపత్, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మణ్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, మధునయా, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు నిర్మాణం నాణ్యతతో చేయాలి

## – మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**చొప్పదండి, మే 16 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ పరిధిలో సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా ఇరు వైపుల తారు డబుల్ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యతతో చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు, చైర్ పర్సన్ వడ్లూరు సరితలకు కౌన్సిలర్ కొత్త సుమలత– గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నలుమాచు జ్యోతి–రామకృష్ణ, కొత్తూరి మహేష్, మాడూరి శ్రీనివాస్ లు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు పాత తారు రోడ్డు తొలగించకుండా కొత్తగా దాని పైన తారురోడ్డు వేయడం నిభందనలకు విరుద్ధంగా ఉన్నదని తెలిపారు. సంబంధిత ఇంజనీర్ల అంచనాల ప్రకారం షిల్ట్ తొలగించి రోడ్డు వేయాలనీ, పనులకు సంబందించిన అంచనా లెక్కల ప్రకారం పనులు జరుగుట లేదని అన్నారు. ఎస్టిమేట్ ప్రకారం అధికారులు పరిశీలించి పనులు జరిపించాలని కోరారు. రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేయకుంటే ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# పోక్సో కేసులో పరారీలో బండి భగీరథ

## – కేంద్ర మంత్రి నివాసంలో పోలీసుల సోదాలు



**కరీంనగర్ క్రైం, మే 16, ప్రజాజ్యోతి:** పోక్సో కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ కోసం కరీంనగర్ పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి నిందితుడి కోసం విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కేంద్ర మంత్రి నివాసంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. భగీరథ అక్కడ ఉన్నాడన్న అనుమానాలతో ఇంటి పరిసర ప్రాంతాలను కూడా జల్లెడ పట్టినట్లు సమాచారం. అయితే ఆయన ఆచూకీ లభించలేదని తెలిసింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసిన అధికారులు, భగీరథకు సంబంధించిన ఫోన్ కాల్స్, స్నేహితులు, బంధువుల వివరాలను సేకరిస్తూ దర్యాప్తును వేగవంతం చేశారు. వివిధ జిల్లాల్లో అతడి కదలికలపై నిఘా ఉంచినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఈ కేసుకు సంబంధించి భగీరథ తరపున హైకోర్టులో మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలైంది. శుక్రవారం జరిగిన విచారణలో ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి కేసు విచారణను వారం రోజుల పాటు వాయిదా వేశారు. దీంతో అప్పటి వరకు భగీరథ అరెస్టుపై ఉత్కంఠ కొనసాగుతోంది. కేసు తీవ్రత దృష్ట్యా పోలీసులు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# 48 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి

## –జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## – ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ పట్టాలపై కఠిన చర్యలు



**పెద్దపల్లి, ప్రతినిధి మే–16 ప్రజా జ్యోతి:** ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 273లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ రికార్డు నమోదులపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నెం. 273లో మొత్తం 130.00 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో దాదాపు 59.00 ఎకరాలు కాస్తులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అందులో సుమారు 48.00 ఎకరాల భూమిని 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని మొఖాపై సాగు చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో Land Encroachment Act, 1905 ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం, రికార్డులను సమగ్రంగా పరిశీలించి వారు పొందిన పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారించినట్లు తెలిపారు. తదనంతరం తహశీల్దార్, ధర్మారం ఆధ్వర్యంలో సుమారు 48.00 ఎకరాల ప్రభుత్వ భూమిని గట్లు చదును చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉన్నా, చట్టవిరుద్ధంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని ఉన్నా, స్వచ్ఛందంగా సంబంధిత తహశీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేనిపక్షంలో గుర్తించిన వెంటనే అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా కలెక్టర్

# రైతు పక్షాన ప్రభుత్వం -- అసత్య ఆరోపణలకు కౌంటర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి సురేష్”



**వేములవాడ, మే.16: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలపై బిజెపి నాయకులు చేసిన ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటుగా స్పందించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి సురేష్ ఆధ్వర్యంలో. కాంగ్రెస్ శ్రేణులుకలసి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని, ముఖ్యంగా ప్రభుత్వ విప్ ఆది శీనన్న నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకునేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిం చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులకు నష్టం జరగకుండా అన్ని విధాలు గా రక్షణ చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తరుగు, రవాణా వంటి అంశాలపై కూడా అధికారులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. రాజకీయ లాభం కోసం కొందరు చేస్తున్న విమర్శలు అసత్య ప్రచారమని, వాస్తవానికి ప్రభ ుత్వం రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేస్తోందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రైతులకు మెరుగైన సదుపాయాలు అందుతున్నాయని, ఇది ప్రభుత్వ కట్టుబాటును సూచిస్తుందని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఆది శీనన్న కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన మార్గదర్శకత్వంలో రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బత్తిని ఎల్లా గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి పరుశరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చింతలకోటి రవీందర్ గౌడ్, మారంరాజేశం. వట్టిమల్ల శ్రీనివాస్, మాసం మల్లేశం. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డెంగ్యూపై అప్రమత్తం కావాలి

## ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

## ..జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**పెద్దపల్లి ప్రతినిధి, మే 16 ప్రజా జ్యోతి;** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ కూడలి వరకు సాగిన ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు డెంగ్యూ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ మరో 15 రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, ఇతర కీటక జనిత వ్యాధుల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. నీటి ట్యాంకులు, పాత్రలను మూసివుంచడం, పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, సీసాల్లో నీరు నిల్వ కాకుండా తొలగించాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా సబ్ సెంటర్‌లో రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. డెంగ్యూ బాధితులను దోమలు కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలని, కిటికీలకు మెష్‌లు అమర్చుకోవాలని సూచించారు. వ్యాధి రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో కె. రమేష్, డీపీఎంఓ టి. రాజేశం, ఎంపీహెచ్ఈఓ పి. రవీందర్, బి. అంజయ్య, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## – కరీంనగర్ కమిషనరేట్‌లో 6 కీలక చెక్‌పోస్టులు
## – కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,మే 16,ప్రజాజ్యోతి:** కరీంనగర్‌లో బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కమిషనరేట్ పరిధిలో ఆరు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్, బజరంగ్ దళ్,గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని,చట్టాన్ని అతిక్రమిస్తే 'తెలంగాణ గోవధ నిషేధ జంతు సంరక్షణ చట్టం–1977' ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పశువుల రవాణాకు వెటర్నరీ డాక్టర్లు జారీ చేసే "ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్" పత్రాలు తప్పనిసరిగా తనిఖీ చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు,52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తుండగా, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మొగ్ధంపూర్, చింతకుంట,ఆర్నకొండ,తుర్కాసినగర్,రేణికుంట, పరకాల క్రాస్ రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రానున్న రెండు వారాల పాటు ఈ చెక్‌పోస్టుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని,అక్రమ రవాణాకు ఉపయోగించే వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీపీ తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు,సృజన్ రెడ్డి,హిందూ సంఘాల ప్రతినిధులు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు జీఓ విడుదల

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన ఉద్యమకారులు



**పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి;** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసిన సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో తెలంగాణ ఉద్యమకారులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన అనంతరం అమరవీరులకు నివాళి అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి జీఓ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్టనష్టాలను భరించిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణ రావు , మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ గార్ల నాయకత్వంలో ఈ ప్రాంత నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి, ఉద్యమకారుల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులుఉనాయకురాలు దబ్బేటి చంద్రకళ, కందుల సదాశివ, ముల్ల మల్లేష్,అశోక్ పటేల్, ధనుంజయ, కేశవ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్, మాదాల పోచాలు, మండ భాస్కర్ యాదవ్, ఎన్. రామస్వామి, కాల్వల తిరుపతి, తుమ్మల నంబరావు, రౌతు సందీప్, రూపా ఠాకూర్ సింగ్, లలిత ఠాకూర్ సింగ్, ప్రేమలత, చాట్ ఇనార్సమ్మ, ఎం.డి ఖాదా బేగం, పి. చంటమ్మ, జి. గీత, రామ లక్ష్మమ్మ, నెల్లమ్మ, పద్మ, స్నేహ, మల్లమ్మ, ఎన్. శకుంతల, గడ్డం లక్ష్మి, తుమ్మల జ్యోతి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్ మరియు విద్యార్థులకు పీజీ స్టడీ మెటీరియల్ అందజేత



**గంభీరావుపేట మే16 (ప్రజాజ్యోతి):** గంభీరావు పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అభిషేక్ గారి ఆధ్వర్యంలో  కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్  విజయలక్ష్మి గారి అధ్యక్షతన డిగ్రీ మరియు పీజీ కాలేజీలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కె. విజయ , ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వై. రాణి, జి. సుజాత ఆర్. లహరి  కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు అవసరమైన బీపీ మరియు షుగర్  చెకప్ లు చేసి వివిధ మాత్రలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కళాశాలలోని వివిధ సబ్జెక్టులకు సంబంధించి పి జి ఎంట్రన్స్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ కళాశాలలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు అందజేయడం జరిగింది విద్యార్థులు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను సద్వినియోగపరచుకొని యూనివర్సిటీలో మంచి ర్యాంకు సాధించి అడ్మిషన్ పొందాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణువు, కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్. కె.వి. బిక్షమయ్య,మనోహర్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శంకర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎస్సై ఉమారాణిని అభినందించిన పోలీస్ కమిషనర్



**కరీంనగర్ క్రైం,మే 16,ప్రజాజ్యోతి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన మహిళా ఏఎస్సై పల్లి ఉమారాణి కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటారు. కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆమె తెలంగాణ పోలీస్ శాఖ తరపున పోటీల్లో పాల్గొన్నారు. ఈ నెల 9 నుంచి 13 వం–కు జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో 50 ప్లస్ ఉమెన్స్ డబుల్స్ విభాగంలో ఉమారాణి అద్భుత ప్రదర్శన కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. పోటీలు ముగించుకుని నగరానికి చేరుకున్న ఉమారాణి శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు,భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొని ఉమారాణికి అభినందనలు తెలిపారు.

# వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌లో అర్హత సాధించిన ఎరవేన అజయ్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 16 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా పెద్దకల్వాల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్–1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, లెవెల్–2 కోర్స్‌కు అ–ర్హత పొందారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అజయ్‌ను శనివారం అభినందించారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి 6 వరకు బెంగళూరులో నిర్వహించిన వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్–1లో అజయ్ విజయవ ంతంగా ఉత్తీర్ణత సాధించడం ద్వారా లెవెల్–2 శిక్షణకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఎరవేన అజయ్ మాట్లాడుతూ, తాను బీపీఈడీ పూర్తి చేసి గత ఎనిమిది సంవత్సరాలుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా సేవలందిస్తున్నానని తెలిపారు. తన శిక్షణలో అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్యతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా లోకేష్ బాధ్యతలు స్వీకరణ



**వేములవాడ,మే,16:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా నియమితులైన లోకేష్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు ప్రభుత్వం నుంచి నియామక ఉత్తర్వులు అందిన అనంతరం ఆయన మున్సిపల్ కార్యాల యంలో బాధ్యతలను చేపట్టారువేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారుపట్టణ ప్రగతి, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**రామడుగు, మే 16, (ప్రజా జ్యోతి)**రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ శనివారం ఉపాధి హామీ కూలీలకు, ఐకెపి కేంద్రం లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునఉదయం 6.00 గంటల నుండి 10.00 గంటల వరకు పనిచేయాలని తెలిపారు కూలీలు సేద తీర్చుకునేందుకు షేడ్ నెట్ వేయించారు. కూలీల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కట్ల రాములు,వార్డు సభ్యులు తడగొండ రాజు, పెంచాల అంజి, తడగొండ నదియా,నాయకులు నీలం పరశు రాములు,ఉపాధి కూలీలు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**తిమ్మాపూర్,మే16 (ప్రజాజ్యోతి ):**– కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్ జన్మదినం సందర్భంగా శనివారం పొన్నం అనిల్ గౌడ్,లగ్యాల వీరారెడ్డి ఆధ్వర్యంలో రావుల రమేష్ ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల లో వివిధ గ్రామాల సర్పంచుల , ఎలుక ఆంజనేయులు, తాట్ల తిరుపతి, గాండ్ల శ్రీనివాస్, ఆవుదుర్తి రాంకిషన్,దుర్గం శ్రీనివాస్,గుజ్జుల ప్రణీత్ రెడ్డి,మామిడి సతీష్, కనకం కొమురయ్య, మల్లెత్తుల. అంజయ్య, ఉపసర్పంచ్ దేవేందర్, నూనె సురేష్,ముంజ రమేష్,జేజేల వెంకటేశ్వర్లు. ఏ దిలాపురం సత్యనారాయణ,కాల్వ శ్రీనివాస్ కనపర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుడు జవ్వాజి కుమార్‌ను పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు



ఇల్లందకుంట మే 16(ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలం సిరిసెడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జవ్వాజి కుమార్ తండ్రి ఇటీవల మృతి చెందగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ జిల్లా నాయకులతో కలిసి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ, జవ్వాజి కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకుని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారు త్వరగా ఈ బాధ నుంచి కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి పొట్టల, మల్లేశం కనకం విద్యాసాగర్, ఆవుల తిరుపతి, మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి, కోడెం రాజు, రాపర్తి అఖిల్, భువనగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్‌లో ప్రభుత్వ భూముల అక్రమ సాగుకు చెక్

**–అక్రమ పట్టాలపై తహసీల్దార్ శ్రీనివాస్ చర్యలు**

**–48 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**–ప్రభుత్వ భూమి -- ఆక్రమణదారులు చట్టరీత్యా శిక్షార్హులు" అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**



**ధర్మారం,మే16(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బంది శనివారం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 273లో విస్తృత స్థాయిలో పరిశీలనలు నిర్వహించి ఆక్రమిత భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. అలాగే "ఇది ప్రభుత్వ భూమి -- ఆక్రమణదారులు చట్టరీత్యా శిక్షార్హులు" అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 273లో మొత్తం 130 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో సుమారు 59 ఎకరాల భూమి కాస్తులో ఉన్నట్లు గుర్తించారు. అయితే మిగిలిన 48 ఎకరాల భూమిని 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లపై నమోదు చేయించుకుని మొఖాపై సాగు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూ ఆక్రమణ చట్టం–1905 ప్రకారం సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేశారు. అనంతరం నిర్వహించిన విచారణలో వారు పొందిన పట్టాదారు హక్కులు చట్టబద్ధం కాదని నిర్ధారించారు. దీంతో శనివారం తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ నేతృత్వంలో అధికారులు, పోలీస్ సిబ్బంది కలిసి భూములను పరిశీలించి అక్రమ సాగును తొలగించారు. అక్రమంగా సాగు చేస్తున్న 48 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఎక్స్‌కవేటర్లతో చదును చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసైన్మెంట్ కమిటీ అనుమతి లేకుండా పొందిన పట్టాలను పూర్తిగా పరిశీలిస్తున్నామని,ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి అక్రమాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో రెవెన్యూ శాఖ ఎలాంటి రాజీ పడదని పేర్కొన్నారు. ఆర్ఐ శివకోటేశ్వర్,జిపిఓ సంజీవ్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్యకారులు సంక్షేమ ఫలాలను అందుకునేందుకు ఎన్ఎఫ్డీబి పోర్టల్‌లో నమోదు తప్పనిసరి

**– కలవేన శ్రీకాంత్ ముదిరాజ్**



**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** మత్స్యకారులు సంక్షేమ ఫలాలను అందుకునేందుకు ఎన్ఎఫ్డీబీ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి అని పెద్దపల్లి ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ మత్స్యకార ులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు పొందాలంటే ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా ఎన్ఎఫ్డీబీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ నెల 23వ తేదీ వరకు మాత్రమే గడువు ఉండటంతో అర్హులైన వారంతా వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్ఎఫ్డీబీ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు కార్డు, సబ్సిడీలపై వలలు, టూ వీలర్ వాహనాలు, మొబైల్ ఫిష్ ఔట్లెట్స్, ఇన్సులేటెడ్ వాహనాలు వంటి సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రమాద భీమా, బ్యాంకు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరులోనూ ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వచ్చే సంక్షేమ పథకాల అమలులో కూడా ఈ నమోదు కీలకంగా మారుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే ప్రభుత్వ రాయితీలు, సబ్సిడీలు కోల్పోయే ప్రమాదం ఉందని, అధికారిక రికార్డుల్లో మత్స్యకారుడిగా గుర్తింపు లేకపోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశ ముం దని హెచ్చరించారు. ఇప్పటివరకు నమో దు చేసుకోని వారు ఆధార్ కార్డు, మత్స్యశాఖ గుర్తింపు కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌తో సమీప మీసేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. "మన హక్కులను కాపాడుకుందాం.. మన వృత్తిని గౌరవించుకుందాం" అంటూ మత్స్యకారులకు పిలుపునిచ్చారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతు మూడేళ్ల కష్టం బూడిద

**ఇల్లందకుంట మే 16 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్ర పరిధిలోని రాచపల్లి గ్రామంలో ఓ రైతు కుటుంబాన్ని తీవ్ర విషాదం వెంటాడింది. ఎన్నో ఆశలతో, భవిష్యత్తుపై నమ్మకంతో సాగు చేసిన ఆయిల్ పామ్ తోట ఒక్కసారిగా అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరైంది. మూడేళ్ల కష్టం, లక్షల రూపాయల పెట్టుబడి, ఎన్నో ఆశలు క్షణాల్లో బూడిదగా మారిపోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. రాచపల్లి గ్రామానికి చెందిన రైతు అరెల్లి మల్లాగౌడ్ మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రితం తన రెండు ఎకరాల భూమిలో ఎంతో శ్రమతో ఆయిల్ పామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. భవిష్యత్తులో మంచి ఆదాయం వస్తుందని ఆశించి సాగు చేపట్టామని, మొక్కల పెంపకం కోసం నీరు, ఎరువులు, కార్మిక ఖర్చులతో భారీగా పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. ఇటీవల మొక్కలకు వచ్చిన మొగ్గలను తొలగించేందుకు ప్రత్యేకంగా విజయవాడ నుంచి కార్మికులను రప్పించి పనులు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు పూర్తిస్థాయిలో దిగుబడికి సిద్ధమవుతున్న సమయంలో ఈ అగ్నిప్రమాదం జరగడం తీరని దెబ్బగా మారిందన్నారు. గ్రామంలో విద్యుత్ తీగలు చాలా రోజులుగా కిందికి వేలాడుతూ ఉన్నాయని, . తీగలు ఒకదానికొకటి రాపిడి కావడంతో మిరుగులు వచ్చి కింద పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని తెలిపారు. క్షణాల్లోనే మంటలు తోట మొత్తం వ్యాపించి సుమారు 100 ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని వాపోయారు. మంటలు చెలరేగిన వెంటనే గ్రామ



స్థులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తీవ్ర నష్టం జరిగిందన్నారు. కళ్లముందే తమ కష్టం బూడిద కావడం చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారని గ్రామస్థులు తెలిపారు. "రైతు జీవితం ఆశల మీద నడుస్తుంది. పంట బాగుంటే కుటుంబం నిలబడుతుంది అనుకున్నాం. కానీ ఇప్పుడు మూడేళ్ల శ్రమ ఒక్కరోజులో బూడిద అయిపోయింది. ఇది మా కుటుంబానికి తీరని నష్టం" అంటూ రైతు అరెల్లి మల్లాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పూర్తిగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆరోపిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరపాలని, అలాగే జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – డీసీసీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్



**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు గ్రామంలోని శీలం రాజు ఇంటి నుంచి శీలం సదయ్య ఇంటి వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుద్ధార్తి బుచ్చన్న పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి, అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుధవారం పేట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, వార్డు సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, గ్రామస్తులు శీలం రాజేంద్ర ప్రసాద్, ఎంజాల సతీష్, కన్నూరి కనకయ్య, ఎంజాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ తొలి బ్యాచ్

**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తొలి బ్యాచ్ విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో గ్రామ మహిళలకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి బ్యాచ్ ముగిసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ఎంతో ఓపికతో, నైపుణ్యంతో కుట్టుపని నేర్పించిన ట్రైనర్ రేష్మను సర్పంచ్ దంపతులు మరియు శిక్షణ పొందిన మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. తొలి బ్యాచ్‌లో శిక్షణ పొందిన మహిళలు సొంతంగా కుట్టు పనులు



చేసుకుంటూ ఉపాధి పొందే స్థాయికి రావడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొలి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పూర్తయ్యాకే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

## – ప్రజలను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం : బాల్ రెడ్డి



**ముస్తాబాద్, మే 16 (ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ఇటీవల నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా ఆపి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై భారాన్ని మోపారని ఆరోపించారు. ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా పూర్తికాకముందే ధరలు పెంచి తెలంగాణ ప్రజలకు మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు పెట్రోల్ ధరలు పెరగవని ప్రెస్ మీట్‌లలో చెప్పినా, చివరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ధరలు పెంచిందని విమర్శించారు. గతంలో యూపీఏ ప్రభుత్వ కాలంలో స్వల్పంగా పెట్రోల్ ధరలు పెరిగినా అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేసేవారని గుర్తు చేశారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ "పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి, బంగారం కొనవద్దు, నూనె వినియోగం తగ్గించాలి" అని చెప్పినప్పుడే ధరలు పెరగబోతున్నాయని అనుమానం వచ్చిందన్నారు. దేశంలో ఆరు నెలల స్టాక్ ఉందని చెబుతూ ఇప్పుడు యుద్ధాన్ని కారణంగా చూపించడం సరైంది కాదని, యుద్ధ పరిస్థితులు కొత్తగా ఏర్పడలేదని వ్యాఖ్యానించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పెట్రోల్ ధరల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించిన బీజేపీ నేతలు స్పందించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఆరుట్ల మహేష్, శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్‌రెడ్డి, తలారి నరసయ్య, గురుబాబు, మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్, సద్ది మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచులఫోరం మండల అధ్యక్షుడిగా. గోలి సుధాకర్

**కాల్వ శ్రీరాంపూర్ మే 16 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల ఉప సర్పంచులఫోరం. మండల అధ్యక్షుడిగా. శ్రీరాంపూర్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్ను. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో. మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపసర్పంచుల సమస్యల పట్ల. తన వంతు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన మండలంలోని ఉపసర్పంచులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక



సదయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచ్ బంగారు రమేష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ .మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ .తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉపసర్పంచులు. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కన్నాలలో ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరం



**మంథని, మే16 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల గ్రామంలో మహిళలకు ఉచితంగా 24 రోజుల కుట్టు మిషన్ శిక్షణ శిబిరం శనివారం తో ముగిసింది. ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో కన్నాల గ్రామంలోని 30 మంది మహిళలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో అన్ని రంగాలలో ముందు ఉండాలని మహిళల కోసం వివిధ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ ట్రైనర్ కనక లక్ష్మి, వార్డు సభ్యులు కీర్తన, మహిళా గ్రూపు సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం



**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** కల్వచర్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఓదెల సంపత్ పాల్గొని రైతులకు వానాకాలం పంటల సాగుపై పలు సూచనలు చేశారు. బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, జేజీఎల్ 1798, హెచ్ఎమ్‌టీ సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 962, డబ్ల్యూజీఎల్ 44 వంటి బోనస్ ఇచ్చే సన్న రకాల వరిని సాగు చేయాలని సూచించారు. రైతులు అధికంగా యూరియా వినియోగించకుండా అవసరానికి తగ్గట్టుగా మాత్రమే ఎరువులు వాడితే సాగు ఖర్చు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు. అలాగే అవసరమైన మేరకు మాత్రమే రసాయనాలు వినియోగించి ప్రకృతిని పరిరక్షించాలని సూచించారు. వరితో పాటు ఆయిల్ ఫామ్ వంటి ఇతర పంటలను సాగు చేయడం, పంట మార్పిడి పద్ధతులు పాటించడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ అ-రవింద్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచులతో నేడు ప్రత్యేక సమావేశం

**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** మూడు మండలాల సర్పంచులతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాసిమల్ల సుధాకర్ తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు, ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం అంశాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్, జూలపల్లి, పెంచికలపేట, సిద్దిపల్లి, నాగారం, రొంపికుంట, పేరాపల్లి, గొల్లపల్లి, గుండారం గ్రామాలతో పాటు రామగిరి మండలంలోని కల్వచర్ల, రత్నాపూర్, పన్నూరు, నాగేపల్లి, బేగంపేట, ఆదివారం పేట, లదనపూర్, రాజాపూర్, లొంకకేసారం గ్రామాల సర్పంచులను ఆహ్వానించినట్లు తెలిపారు. అలాగే పెద్దపల్లి మండలంలోని సబితం, రంగాపూర్, రాఘవాపూర్ గ్రామాల సర్పంచులు కూడా హాజరవుతారని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని సుధాకర్ పేర్కొన్నారు. ప్రతి సర్పంచ్ తప్పకుండా సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఖిలావనపర్తిలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**ధర్మారం,మే16(ప్రజాజ్యోతి )**:ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో ఆదివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య తెలిపారు.గ్రామ పాలకవర్గ సభ్యుల ప్రోత్సాహంతో డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో,లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసున్నట్లు వెల్లడించారు.పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అవసరమైన వారికి అద్దాలు,మందులు తక్కువ ధరలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఖాతాదారులతో ఆత్మీయత.. సేవల్లో ప్రత్యేకత

– ఎస్బీఐ అసిస్టెంట్ మేనేజర్ మారేపల్లి ప్రశాంత్‌కు ఘన సన్మానం



**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి)**: రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మారేపల్లి ప్రశాంత్ గారు బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక ప్రజలు, ఖాతాదారులు మరియు బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. బ్యాంకులో విధులు నిర్వహించిన కాలంలో ఖాతాదారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించిన ప్రశాంత్ గారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ గౌడ్, గుండం రవి, తీగల శ్రీధర్‌తో పాటు బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, రాజు, కే. రాజారామ్, శ్రీహరి, ఎం. ప్రత్యూష (క్యాషియర్), కార్తీక్ పాల్గొన్నారు. మారేపల్లి ప్రశాంత్ గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోటో గ్రాపర్స్ మండల అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక.

– అధ్యక్షులు సుదగోని సాయి గౌడ్.



**కోనరావుపేట, మే.16(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండల ఫోటో గ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సుదగోని సాయి గౌడ్. ఉపాధ్యక్షులు సుంకటి అశోక్, ప్రధాన కార్యదర్శి గండి నరేష్, కోశాధికారి తొట్ల వినోద్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం సమస్యల పరిష్కారం వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సం ఘ ఐక్యతతో ముందుకు సాగుతూ సభ్యులందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కాకరకాయల నాగరాజు, సదానందం, అజ్మీర్ మదన్,బంగారు ప్రసాద్,కిరణ్,శేఖ ర్,నిరంజన్,రమేష్,మనోజ్,సిద్దు పాల్గొన్నారు.

# క్రికెట్‌కు వెళ్లిన యువకుడిపై దాడి

– చంపేస్తామని బెదిరించి ఐఫోన్, నగదు లూటీ

– కరీంనగర్‌లో ముగ్గురు రౌడీల అరెస్ట్



**కరీంనగర్ క్రైం,మే 16,ప్రజాజ్యోతి:** కరీంనగర్‌లో యువకుడిని అపహరించి బెదిరింపులకు పాల్పడి ఐఫోన్,నగదు దోచుకున్న ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్న ఈ గ్యాంగ్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... వావిలాలపల్లికి చెందిన పుతుపరంబిల్ రోహన్ (19) ఈ నెల 13న తీగలగుట్టపల్లి శివారులోని బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌కు స్నేహితులతో కలిసి వెళ్లాడు. అనంతరం సమీపంలోని కిరాణా షాప్ వద్ద ఉండగా దుర్గమ్మగడ్డకు చెందిన దావ దర్శన్ (27), గాంధీనగర్‌కు చెందిన కాసారపు రోహిత్ కుమార్ అలియాస్ రిషి (22) అతడిని బలవంతంగా పక్కకు తీసుకెళ్లారు. అక్కడ రోహన్‌ను తీవ్రంగా కొడుతూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు లేవని చెప్పినా వినకుండా మరింత హింసించారు. ఈ క్రమంలో గన్నేరువరం ప్రాంతానికి చెందిన కొనగాని మధు (25) కూడా అక్కడికి చేరుకుని బెదిరింపులకు పాల్పడ్డాడు. బావిలోకి తోసి చంపేస్తామని హెచ్చరించడంతో భయపడిపోయిన బాధితుడు తన ఐఫోన్‌ను నిందితులకు అప్పగించాడు. తర్వాత నిందితులు బాధితుడిని కారులో తీసుకెళ్లి వావిలాలపల్లి రామాలయం వద్ద దింపి, విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారు. మరుసటి రోజు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు శనివారం బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని సమీర్ దాబా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి స్విఫ్ట్ డిజైర్ కారు, ఐఫోన్‌తో పాటు మరో మూడు మొబైల్ ఫోన్లు, రూ. 5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని సీఐ తెలిపారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

– అభినందన సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్



**ఎండపల్లి, మే 16, ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకం అయినా గెల్లు చంద్రశేఖర్ ,మండలం లోని రాజారాంపల్లి లో శనివారం ఏర్పాటు చేసిన గ్రామంలో అభినందన సభ కు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మంత్రి సూచించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా పార్టీ నియమాలను లోబడి పనిచేస్తు వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,తాజా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,,పలు గ్రామాల సర్పంచ్ లు, జీరెడ్డి మహేందర్ రెడ్డి,కొంగల జగదీశ్వర్ రెడ్డి,పలువురితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు, అనంతరం కార్యకర్తలు నాయకులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు,



# కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం ఆగదు

– బీజేపీ నేతల హెచ్చరిక




**రాయికల్, మే 16 (ప్రజా జ్యోతి)** జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయింపు కోసం చేపట్టనున్న ధర్మ దీక్షకు సభాస్థలం కేటాయించకుండా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందూరు పార్లమెంట్ పరిధిలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు కోరినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రివర్గం మరియు రాష్ట్ర ప్రభుత్వం కావాలనే విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ధర్మ దీక్షకు వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్ని అరెస్టులు చేసినా విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఉద్యమం ఆగదని, కేంద్రీయ విద్యాలయం భూమి కేటాయింపు కోసం పోరాడి సాధించుకుంటామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, యువత గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి, కౌన్సిల్ సభ్యులు పురె శ్రీధర్, కునరపు భూమేష్, వేముల రాము, అల్లే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని అరికట్టండి అంటూ వేడుకుంటున్న రైతులు



**భీమారం మే 16 ప్రజా జ్యోతి** భీమారం మండలం రాజలింగంపేట, రత్నాలపల్లి గ్రామాలకు చెందిన రైతులు రోడ్డు నిర్మాణంలో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రత్నాలపల్లె యాదవ సంఘ భవనం నుంచి మందటి వరకు సుమారు ఒక కిలోమీటర్ మేర రోడ్డు నిర్మాణం కుట్రపూరితంగా జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. మొదటి నుంచి చివరి వరకు ఒకే విధమైన వెడల్పుతో రోడ్డు నిర్మించకుండా, ఇష్టారీతిగా మధ్యలో వెడల్పు పెంచుతూ తమ పంట భూములను ఎక్కువగా రోడ్డు నిర్మాణంలో కలుపుతున్నారని వారు వాపోతున్నారు. యాదవ సంఘ భవనం వద్ద ఉన్న వెడల్పుతోనే చివరి వరకు రోడ్డు నిర్మాణం చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రైతులు తెలిపారు. కానీ మధ్యలో వెడల్పు పెంచి తమ భూములను తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ వల్ల పక్కన ఉన్న రిగ్గులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మేడిపల్లి ఎస్సై ఏం. శ్రీధర్ రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి న్యాయ, అన్యాయాలను పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ నిరసనలో గుగ్గిళ్ళ శంకర్, బండపల్లి గంగరాజం, బండపల్లి సంజీవ్, బండపల్లి దేవయ్య, చిగుర్ల మల్లవ్వ, కించ బక్కయ్య, గుగులోతు మధు, గుగులోతు సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# యువతకు క్రీడా స్థలం ఏర్పాటు చేసిన సర్పంచ్



**ఎండపల్లి, మే 16 ప్రజా జ్యోతి** ,గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే తాత్కాలిక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువత ఆటలు ఆడుకునేందుకు గ్రామాల్లో సకల సౌకర్యాలతో మైదానం ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ, చిన్నప్పుడు ఆటలే ప్రధానం. ఆటల ద్వారా మానసిక ఉల్లాసం కలగడంతోపాటు శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడలతో స్నేహానుబంధాలు ఏర్పడుతాయని, అలాంటిది గ్రామాల్లో స్థలం లేక, సమయం వెచ్చించక పిల్లలు ఆటలకు దూరమవుతున్నారన్నారు. ఈ విషయం గ్రామ యువత సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామంలో తాత్కాలిక ఆటస్థలం ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందని ,గ్రామాల్లో ప్రతిభకు కొదవలేదని, వారిని ప్రోత్సహిస్తే జాతీయస్థాయి క్రీడాకారులుగా మారుతారని ఆకాంక్షించారు. క్రీడలతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తెలిపారు, కాగా గ్రామంలో యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేసి,క్రీడాకారులను ప్రోత్సహిస్తు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,కి అభినందనలు వెలువెత్తుతున్నాయి,

# జగిత్యాల విద్యా రంగానికి మహర్దశ

## కేంద్రీయ విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు 12 ఎకరాల స్థలం కేటాయింపు!

## చలిగల్ స్థలాల కేటాయింపు పూర్తి; జీవో విడుదల

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

## విద్యారంగంపై బీజేపీ రాజకీయం చేయడం తగదని హితవు





**జగిత్యాల టౌన్, మే16 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా మరియు నియోజకవర్గ ప్రజల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలిగల్ లో మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి 2 ఎకరాలు, ముఖ్యమంత్రి మంజూరు చేసిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్' కోసం 10 ఎకరాలు... మొత్తంగా 12 ఎకరాల అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు (జీవో) జారీ అయ్యాయి. నేషనల్ హైవేకు అత్యంత సమీపంలో ఉన్న ఈ స్థలాల కేటాయింపుపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా ప్రభుత్వ విప్/మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చల్గల్‌లో ఉన్న 'వాలంతరి' అనేది రైతుల కోసం ఏర్పాటు చేసిన ఒక అటానమస్ సంస్థ అని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నేషనల్ హైవే పక్కనే ఉన్న ఈ అత్యంత విలువైన భూమిని విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 65 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు మంజూరు కాగా, తాను ప్రత్యేకంగా కోరడంతో రెండో విడతలో మంజూరైన 8 స్కూళ్లలో జగిత్యాలకు స్థానం దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో బీజేపీ నాయకులు కావాలనే రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మండిపడ్డారు. వారి భాష, యాసను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, తాను వారిలా దిగజారి మాట్లాడనని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మేలు జరిగే విద్యాసంస్థల విషయంలో అన్ని పార్టీలు రాజకీయ కోణాన్ని పక్కనబెట్టి, నాణ్యమైన విద్య అందేలా ఆలోచించాలని సూచించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ ద్వారా కేంద్రీయ విద్యాలయ సంస్థకు అధికారికంగా లేఖ ఇప్పించి, స్థలాన్ని అప్పగిస్తామని (పొజిషన్ ఇవ్వడం) ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం మంజూరైన 10 ఎకరాల స్థలాన్ని కూడా విద్యా మౌలిక వసతుల సంస్థ ఎండీ గణపతి రెడ్డికి అప్పగిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాలల ఆట స్థలం (ప్లే గ్రౌండ్) కోసం మరికొంత అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.

# మహిళల భద్రతపై అవగాహన సదస్సు



**వేములవాడ, మే16: ప్రజాజ్యోతి** వేములవాడ నియోజకవర్గం లోని చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో ఈజీఎస్ వర్క్ సైట్ లో ఉపాధి హామీ పథకం కూలీలతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాలతో చందుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జే రమేష్ సమావేశం ఏర్పాటు చేసి మహిళలకు ఏమైనా సమస్యలు ఉన్న పని వద్ద కానీ ఇతర స్థలాలలో కానీ ఎవరైనా మహిళలను వేధింపులు చేస్తే పిల్లలకు గాని వేధింపులు చేస్తే జరిగిన వేధింపులు జరిగిన తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 112 నెంబర్ డాయల్ చేయాలని మహిళలకు అవగాహన కలిగించారు ఆరుబయటఅయినా ఇంట్ల ఏమైనా సమస్యలు ఉన్నా చందుర్తి మహిళ అధికారి గాని లేదా జిల్లా షి టీం గాని 112 నెంబరు డయల్ చేసి చెప్పాలని ఆ సమస్యను మేము తప్పకుండా తీరుస్థామని అన్నారు మహిళల భద్రతకే మా ప్రాధాన్యత అని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామ ప్రజలు పలు గోన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### – ఆధునిక సాగుపై రైతులకు అవగాహన



**రాయికల్, మే 16 (ప్రజా జ్యోతి)** మైతాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. వై. స్వాతి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, తక్కువ యూరియా వినియోగం, పంటల మార్పిడి విధానం, ప్రకృతి వ్యవసాయం, పురుగు--తెగుళ్లు మరియు కలుపు మందుల సమగ్ర యాజమాన్య పద్ధతులపై వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం పరిరక్షణ, వరి కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి మట్టయ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, యూరియా యాప్ వినియోగం గురించి వివరించారు. వచ్చే వానాకాలంలో రైతులు తప్పనిసరిగా సన్నరకాల వరి సాగు చేయాలని సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి బి. రాజేష్ ఉద్యానవన శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీలు, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత మరియు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టీ. నాగమణి, పంచాయతీ కార్యదర్శి వేణు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**కొడిమ్యాల, మే 16,(ప్రజాజ్యోతి):**కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆమె కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని ఐకేపీ సిబ్బందికి తెలిపారు. అనంతరం చెప్యాల గ్రామంలోని రైస్ మిల్లులను పరిశీలించి యజమానులతో మాట్లాడారు. ఎమ్మార్వో నరేష్,సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ప్రతిభతో మెరిసిన జడ్పీహెచ్ఎస్ గోవిందారం విద్యార్థినులు

**ఎంఈఓ అభినందనలు -- డీఈఓ ప్రత్యేక శుభాకాంక్షలు**



**భీమారం మే16 ప్రజా జ్యోతి** భీమారం మండలంలోని గోవిందారం లోని విద్యా వారోత్సవాల సందర్భంగా జగిత్యాల డీసీఈబీలో నిర్వహించిన పీపీపీపీ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన జడ్పీహెచ్ఎస్ గోవిందారం విద్యార్థినులను భీమారం ఎంఈఓ శ్రీ యల్లా మధుసూదన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు శిక్షణ అందించిన ఆర్ట్ టీచర్‌ను, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తూ వారి కృషిని కొనియాడారు. జిల్లా స్థాయిలో విద్యార్థినులు ప్రతిభ చాటడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ విజయానికి సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి డీఈఓ గారి నుండి కూడా ప్రత్యేక శు భాకాంక్షలు అందినట్లు తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రంల్లో బిజెపి నాయకుల సందర్శన



**కోనరావుపేట, మే.16(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు .ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తీసుకువచ్చిన ధాన్యాన్ని లారీల కొరత కారణంగా నిల్వ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైస్ మిల్లులో ధాన్యాన్ని ఆలస్యంగా దిగుమతి చేయడంతో రైతులు ఇబ్బంది పడు తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే సకలంలో లారీలు అందుబాటులో ఉంచా లని రైస్ మిల్లులలో త్వరగాతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరుశరాములు, కోశాధికారి వేల్పుల తిరుపతి, సీనియర్ నాయకులు జింక వెంకటి, చల్ల జితేందర్ ,శంకర్, శ్రీనివాస్, లచ్చయ్య, వెంకటి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ తిప్పపూర్ బ్రిడ్జిపై మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షణలో లైటింగ్ మరమ్మతులు!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో అంచలంచలుగా పట్టణ అభివృద్ధి: చైర్మన్ పుల్కం రాజు**



**వేములవాడ,మే,16:ప్రజాజ్యోతి.**వేములవాడ తిప్పపూర్ బ్రిడ్జిపై మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షణలో లైటింగ్ మరమ్మతులు ప్రారంభించారు. గత కొంత కాలంగా వినియోగంలో లేని లైటింగ్ ను స్వయంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పనులను పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో అంచలంచ ేలుగా పట్టణ అభివృద్ధి జరుగుతుందని చైర్మన్ పుల్కం రాజు ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి వెళ్లే ప్రధాన రహదారిలోని తిప్పపూర్ బ్రిడ్జి పైన గత కొంతకాలంగా సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే భక్తులు, స్థానిక వాహనదారులు, పాదాచారుల సౌకర్యార్థం లైటింగ్ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నారు. ఈ విషయాన్ని అటువైపుగా వెళ్తున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా గమనించారు. పరిస్థితిని సమీక్షించిన ఆయన, వెంటనే పట్టణ ఇన్చార్జి కమిషనర్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో కలిసి బ్రిడ్జి పరిసరాలను స్వయంగా పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు కోటి అరవై లక్షల రూపాయల భారీ వ్యయంతో ఇక్కడ అత్యాధునిక లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేక అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ఆ విలువైన లైటింగ్ వ్యవస్థను తిరిగి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులను ప్రారంభించారు.?బ్రిడ్జిపై జరుగుతున్న లైటింగ్ మరమ్మతు పనులను దగ్గరుండి పరిశీలించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పట్టణ సమగ్ర అభివృద్ధిపై మాట్లాడారు. రాజన్న దర్శన కోసం రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులతో పాటు, స్థానిక పట్టణ ప్రజలు, పాదాచారులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ మొదటి ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు. చీకటి కారణంగా తిప్పపూర్ బ్రిడ్జిపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, తక్షణమే స్పందించి లైట్లను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర సహకారం, మార్గదర్శకత్వంలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో, అన్ని విధాలుగా ఆదర్శవంతంగా అంచలంచలుగా అభివృద్ధి చేసుకుందామని ఆయన ఆకాంక్షించారు. ?రాబోయే రోజుల్లో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పుల్కం రాజు భరోసా ఇచ్చారు. ఈ పనుల ప్రారంభంతో ఇకపై రాజన్న భక్తులకు, పట్టణ ప్రజలకు రాత్రి వేళల్లో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఇన్చార్జి కమిషనర్, టీపీబిఓ వినోద్, మున్సిపల్ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

**– అందు సుభాష్ సర్పంచ్...**



**ఎల్లారెడ్డిపేట మే 16 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి అని ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. తన కొడుకు బండి భగీరథ పైన గత వారం పది రోజుల క్రితం ఫోక్సో కేసు నమోదు కావడం జరిగింది కానీ ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం హాస్యాస్పదం ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉన్నదా రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని గుర్తించకపోవడం బాధాకరం ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వెంటనే బండి భగీరథును ని అరెస్ట్ చేయాలని ఒక పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర హోం సహాయ మంత్రి హోదాలో ఉండి బండి సంజయ్ కేసు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నాడని బాధితులకు న్యాయం జరగాలంటే వెంటనే రాజీనామా చేయాలని నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల సందీప్ ,రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఉపసర్పంచిన పోరం అధ్యక్షుడు మందాటి రాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర రాజు నాయక్, ప్రభు నాయక్ ,తిరుపతి నాయక్ , సీతయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ ఒక్కరోజు బంద్ పిలుపు



ఎల్లారెడ్డిపేట మే 16 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కెమిస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు సమావేశమై ఈనెల20 బుధవారం రోజున మెడికల్ షాపులు బందుకు పిలుపునిచ్చినట్టు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజయ్య తెలిపారు. ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పిలుపు ఇచ్చినట్టుగా తెలిపారు. కార్పొరేట్ షాపులు అధికమవుతాదిలో డిస్కౌంట్ లాపాలని సర్వ్యాసిస్ మెడిసిన్ అవాయిడ్ చేయాలని డిమాండ్ చేస్తూ బందుకు పిలుపు ఇచ్చినట్టు ఒక్కరోజు మండల కేంద్రంలో అశ్విని హాస్పిటల్ లో గల కావేరి మెడికల్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ కంటి రాజయ్య ,ప్రధాన కార్యదర్శి బాల్రెడ్డి, కోశాధికారి రామ భీమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ నాగేశ్వరస్వామి ఆలయంలో చండీహోమాలు



**వేములవాడ మే 16 ప్రజా జ్యోతి** వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలోనిత్యచండీహోమాలు ఆలయంలోవేదపండితులద్వారా ఉదయం ఏడు గంటల నుండి11 గంటల వరకు చేయుచున్నారు వైదిక పండితులు ద్వారా హోమ కార్యక్రమాలు జరుగుచున్నాయి హోమంకుకావలసినద్రవ్యంలన్నిటిని 1516 రూపాయలు టికెట్ కట్టిన వారికి ఇచ్చుచున్నారు చండిహోమంద్వారాకష్టాలునష్టాలు గ్రహ బాధలు ఇతరబాధలన్నీతొలగిపోతాయనివేదపండితులు తెలియజేయుచున్నారు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు

# లారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన లారీ డ్రైవర్**

**-తాసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన.**

**లారీ యూనియన్ అధ్యక్షులు పల్లపు నరసయ్య**



**గంభీరావుపేట మే 16 ( ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం రోజునారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లారీ యూనియన్ అధ్యక్షులు నూతన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు , లారీ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, గంభీరావుపేట మండలం కేంద్రంలోని, పెద్దమ్మ స్టేజి నుండి పల్లపు రవి అనే డ్రైవర్ లారీ వరి ధాన్యం నింపుకొని గంభీరావుపేటకు వస్తుండగా మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు వైర్లు తాకుతున్నాయని, లారీ డ్రైవర్ లారీ ఆపుకొని కరెంటు వైర్లు,సరి చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతనిపై దాడి చేశారని, అతనిపైదాడి చేసిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలని కోరారు. అధికారులను కోరామని, స్థానిక పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కార్యాలయంలో, ఫిర్యాదు, చేశామని తెలిపారు. లారీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తుల పై కేసులు నమోదు చేయాలని లేనియెడల లారీ రవాణా బంద్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ యూ నియన్ అధ్యక్షులువల్లపు నరసయ్య, లింగన్నపేట అధ్యక్షులు కూరాకుల ప్రభాకర్, ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు రాగట్లపల్లి సత్,నాయక స్వామి, బాలరాజు, రాజం, ప్రభాకర్, రాజిరెడ్డి, అశోక్, బాజిత్, రాజిరెడ్డి తో పాటు పలు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో యువత సత్తా చాటాలి

**-మహనీయుల స్ఫూర్తి తో రాజకీయాలలోకి రావాలి**

**-బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**



**బోయినిపల్లి, మే16 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం విద్యార్థులు ,యువత రాజకీయాలలో మహనీయుల స్ఫూర్తి తో రాజకీయాలలోకి రావాలని సామాజిక ఉద్యమ కారులు , బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సామాజిక సేవకులు, బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా తను 2009 నుండి 2026 నేటి వరకు విద్యార్థి ,యువజన,సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని మహనీయులైన అంబేద్కర్ ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,వివేక నందా స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నాని పేర్కొన్నారు.రాజకీయాలలో ఎన్నో ఒడిదొడుకులు వస్తాయని మన లక్ష్యం కోసం నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. గత 14 ఏళ్లుగా ఎన్నో అవమానాలను తాను చూసాను, పోలీసు కేసులు ఎదుర్కొన్నాని అని ఎక్కడ బయటపడలేదు అని భవిష్యత్ లో కూడా ఎన్ని అవమానాలు ఎదురైన ప్రజా సమస్యల పరిష్కారం తన ధ్యేయం అని అన్నారు.ప్రతి ఒక్కరు విద్యార్థి,యువత భవిష్యత్ లో రాజకీయాలలోకి రావాలని పేర్కొన్నారు.భవిష్యత్ లో విద్యార్థులు,యువత రాజకీయాలలోకి రావాలని సామాజిక సేవా భావం పెంపొందించే విధంగా సెమినార్లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్,నాయకులు నవీన్ ,రాజు తడతరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి:

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి...**



**జగిత్యాలప్రతినిధి,మే16( ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వో) తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను ధృవీకరించాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్‌ను జూన్ 6 లోగా పూర్తి చేయాలని, జూన్ 25 నుండి జూలై 14 వరకు ఇంటింటి సర్వే (హౌస్ టు హౌస్) నిర్వహిస్తామని తెలిపారు.?జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**లారీలను 24 గంటల్లో అన్లోడ్ చేయాలి...**

**అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆదేశం..**



**జగిత్యాలప్రతినిధి,మే16 (ప్రజాజ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుండి మండల తహసీల్దార్లు, ఎస్హెచ్ఓలు, ఎంపీడీఓలు, ప్యాక్స్ సీఈఓలతో ఆమె గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతి, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో అలసత్వం వహించరాదని, ధాన్యంతో వచ్చిన లారీలను మిల్లర్లు 24 గంటల్లోగా అన్లోడ్ చేసి పంపించాలని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ, టార్పాలిన్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆమె కోరారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. వరి సాగుపై రైతులకు అవగాహన



**వీణవంక, మే 16(ప్రజాజ్యోతి )** వీణవంక మండలం వాల్బపూర్ గ్రామంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త మధుకర్, ఏఓ గణేష్, ఏఈఓ సంగీత పాల్గొని రైతులకు పంటల సాగు విధానాలపై సూచనలు అంది ంచారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త మధుకర్ మాట్లాడుతూ వరి పంటలో వివిధ రకాల వెరైటీల గురించి రైతులకు వివరించారు. అలాగే వరి సాగులో పచ్చిరొట్ట విత్తనాల ప్రాముఖ్యత, వాటి వల్ల నేల సారవంతత పెరగడం, దిగుబడులు మెరుగుపడడం వంటి అంశాలను వివరించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వాల్బపూర్ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్, బేతిగల్ సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య, వాల్బపూర్ ఉపసర్పంచ్ నామిని విజేందర్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ గజ్జల మొగిలయ్య



**వీణవంక, మే 16 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య జన్మదిన వేడుకలను గ్రామస్థులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీల వద్దకు వెళ్లిన సర్పంచ్ గజ్జల మొగిలయ్య వారికి మజ్జిగ ప్యాకెట్లతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. సుమారు 200 మంది కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు అందజేశారు.అనంతరం పోతిరెడ్డిపల్లి యూత్ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సర్పంచ్ గజ్జల మొగిలయ్య మరింత కృషి చేయాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఐలవేణి కుమార్, సుమన్, రమేష్, తిప్పని ప్రశాంత్, గజ్జల శ్రీకాంత్, ప్రకాశ్, సునీల్, రాకేష్, వివేక్, అభిలాష్, నితిన్, అరవింద్, బబ్బులు, శ్రీధర్, శాంతికుమార్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిలుముల లక్ష్మణ్:

**ఘనంగా సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు...**



**ధర్మ పురి, మే16(ప్రజాజ్యోతి):** ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్‌ను అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆశీస్సులతో నూతన బాధ్యతలు చేపట్టిన చిలుముల లక్ష్మణ్‌ను శనివారం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బంగారు దీపక్, దాసరి సతీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ... మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నమ్మకాన్ని నిలబెడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిలుముల లక్ష్మణ్ ఎంతగానో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వం లో పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.